# నేనే నా దేశం



నీతుల పాఠం చెబితే
చేతులు దణ్ణం పెడుతూ
చేతలు ఛెళ్ళన కొడితే
నాన్నకు మోక్షం
గెడ్డాలు పెరిగాయని
అడ్డాలు దాటినపుడు
బిడ్డకు అయితే అడ్డం
అమ్మకు ఓల్డేజ్ హోం
నాది మహద్భాగ్యం
చదువు సంధ్య రాకుంటే
కూడు గుడ్డ లేకుంటే
తమ్ముడిది దౌర్భాగ్యం
అంటిస్తా పెదవి చివర
నేనూ నా దేశమని
అనుకుంటా నమ్ముతా
నేనే నా దేశమని!

(ఆంధ్రప్రదేశ్ మార్చి 1999)

ప్రేమ మాట మనకేల
కులమన్నది కలిసింది
అడిగినంత కట్నముంది
అమ్మాయికి పెళ్లి
ఓజోన్ పల్చన చేస్తూ
అప్పటి పచ్చని తోట
ఇప్పటి వెచ్చని కోట
అబ్బాయికి ఇల్లు
వలువలతో విలువలు
హోదాతో తన పతి
అవినీతికి పరపతి
ఇల్లాలికి వైభోగం

**రచన: వసుంధర**